క్లుప్తంగా

ఫాతిమాకు ఉత్తమ మహిళా అవార్డు



పరకాల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యురాలు ఫాతిమాకు ఉత్తమ మహిళా అవార్డు అందజేసి విజ్‌డమ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సన్మానించారు. హనుమకొండలో జ రిగిన అవార్డుల ప్రదానోత్సవంలో సామాజిక సేవా రంగంలో రాణించిన మహిళా ప్రజాప్ర తినిధులను, ప్రముఖులను సన్మానించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్కతుర్తి: మండలంలోని కోతులనడుమ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా కోతులనడు మ, శాంతినగర్, వల్భాపూర్, వీరనారాయ ణపూర్, పెంచికలపేట గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లక్ష్మణ్‌నాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలి పారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలో..

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం 5గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీ గంగారెడ్డి తెలిపారు. కాకతీయ నగర్, సత్యసాయి కాలనీ, భీమారం, కనకదుర్గ కాలనీ, యాదవనగర్‌లో విద్యుత్ సరఫరా ఉం డదని పేర్కొన్నారు. అలాగే, దేవన్నపేట, బల రాంనాయక్ తండాల్లోని వ్యవసాయ బావు లకు సాయంత్రం 4గంటల నుంచి సాయం త్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఎస్సైని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



శాయంపేట : ఎస్సైగా ప్రమోద్‌కుమార్ ఇటీ వల బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, మాజీ సర్పంచ్‌లు వల్పదాసి చంద్రమౌళి, బైరి శ్రీనివాస్, నాయకులు పల్లె బోయిన సారయ్య, పాడిశెట్టి గణేష్, అడప ప్ర భాకర్, మారెపల్లి సదానందం, బుర్ర విజయ్, రాజమహ్మద్, నాగరాజు, విజయ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

తల్లిదండ్రులకు యువతి అప్పగింత

ఖిలా వరంగల్: ఇంటిలో నుంచి బయటికి వెళ్లిపోయిన యువత ఆచూకీ తెలుసుకుని తల్లిదండ్రులకు ఆదివారం రాత్రి అప్పగించి నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. వరంగల్ శివనగర్‌కు చెందిన ఓరుగంటి శ్రీనివాస్ కుమార్తె రక్షిత శనివారం ఉదయం ఇంటిలో నుంచి బయటి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆమె ఆచూకీ తెలుసుకుని తండ్రి శ్రీనివాస్‌కు రక్షితను పోలీసులు అప్పగించారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, మున్నీరిల్లా, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ర్యాలీ


విద్యారణ్యపురి: పర్యావరణాన్ని పరిరక్షిం చాలని కోరుతూ హనుమకొండలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుంచి రాంనగర్ వరకు ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ అనం త్, కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షుడు ఎం.న ర్సయ్య, బాధ్యులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు సన్మానం

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ వడ్డెపల్లి ట్యాంక్‌బండ్‌పై వాకర్స్ ఇంటర్నేషనల్ -303 సంఘం విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘం జిల్లా డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.ఎల్లాగౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, ఎలక్ట్ గవర్నర్ కూరాకుల భారతిని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బొల్లె పల్లి రాజేశ్వర్, మహమూద్ అలీ, మెజీషియన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సారయ్య, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- కమలాపూర్, పరకాల మండలాల్లో 614 మంది, 575 మంది పరీక్ష రాయనున్న విద్యార్థులు
- ఎంఈఓలు రాంకిషన్, రమాదేవి వెల్లడి



పరకాల : పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసిన పరకాలలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్ బాలికల పాఠశాల

కమలాపూర్: ఈ నెల 18 నుంచి 30 వరకు జరుగ నున్న పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం మం డల వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మం డల పరిధిలో 614 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తు న్నారు. కమలాపూర్‌లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, తెలం గాణ మోడల్ స్కూల్, శనిగరంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ రాంకిషన్‌రాజు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిం చినట్లు ఎంఈఓ, సీఎస్‌లు, డీఓలు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రా లకు రావాలని సూచించారు. పరీక్షా కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు రాసే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంఈఓ తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

శాయంపేట : పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టు కొని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉం టుందని ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఆ దివారం మండల పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మా ట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను తీసుకు వచ్చే తల్లిదండ్రులు గుంపులు గుంపులుగా గుమికూ డవద్దని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద తమ పిల్లలను వదిలేసి 100 మీటర్ల దూరంలో ఉండాల న్నారు. చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. యువకు లు రాత్రి 10 తర్వాత రోడ్లపై తిరగవద్దన్నారు. రాత్రి వేళ రోడ్లపై జులాయిగా తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు నేరు గా తమ సమస్యలను విన్నవించుకుంటే సమస్య లను పరిష్కరిస్తామని, దళారులను ఆశ్రయించవ ద్దని ఎస్సై సూచించారు.

పరకాల: ఈనెల 18 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా పరీక్ష రాసే విద్యార్థులం తా అరగంట ముందే హాజరుకావాలని ఎంఈఓ ఎస్.రమాదేవి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 575 మంది విద్యార్థు లు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూ నియర్ కళాశాల, పరకాలలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈ ఎస్(బాలికలు-ఆత్మకూరు),మల్లక్‌పేటలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్(బాలికలు-పరకాల)లో పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సంఘం బలోపేతానికి కృషి చేయాలి



ముత్తారం నూతన కమిటీ అంబేద్కర్ సంఘం నాయకులు

- అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

ఎల్కతుర్తి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం భీమదే వరపల్లి మండలం రాంనగర్, ముత్తారం గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి పలువురిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. రాంనగర్ గ్రామ అధ్యక్షుడిగా బోనగిరి సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా కనకం సంపత్, ప్రధాన కార్యదర్శిగా వెంగెల పోచయ్య, గౌరవ సల హాదారుడిగా కనకం నరేష్, సభ్యులుగా నూనె రవి, సృజన్, కృష్ణ, వెంకన్న, శంకర్, ప్రశాంత్‌ను ఎన్నుకు న్నారు. అలాగే ముత్తారం గ్రామ అధ్యక్షుడిగా రేణు కుంట్ల ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా రేనుకుంట విద్యాసా గర్, ప్రధాన కార్యదర్శిగా మ్యాక స్వామి, కోశాధి కారిగా మహేందర్, కార్యదర్శిగా ప్రభాస్, నిరం జన్, చిరంజీవి ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, కన్వీనర్ బొల్లంపల్లి రాజు, కో-కన్వీనర్ రవీందర్, సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ఫ్లెక్సీల తొలగింపు



ఎల్కతుర్తి : స్టిక్కర్లపై పెయింట్ వేసి చెరిపివేస్తున్న జీపీ సిబ్బంది



శాయంపేట : ఫ్లెక్సీలను తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

ఎల్కతుర్తి: పార్లమెంట్ ఎన్నికల కోడ్ సందర్భంగా ఆదివారం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేం ద్రాల్లోని పలు పార్టీలకు చెందిన వాల్‌పోస్టర్స్, ఫ్లెక్సీ లను అధికారులు తొలగించారు. అలాగే గోడలపై రాసిన రాతలను గ్రామ పంచాయతీ సిబ్బంది చెరిపి వేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పా టించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిచినట్లు చట్టపరమైన కఠిన చర్యలు తీసు కోబడుతాయని అధికారులు హెచ్చరించారు.

శాయంపేట : పార్లమెంట్ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమలు కావడంతో శాయంపేట పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ప్రభుత్వ కార్యాల యాల ఎదుట ఏర్పాటు చేసిన వివిధ పార్టీలకు చెం దిన ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బందితో తొలగించా రు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, బస్టాండ్ ఎదుట, అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



యాకూబ్(ఫైల్)

శాయంపేట : అప్పుల బాధ భరించలేక పురు గుల మందుతాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసు కొని చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండ లంలోని కొత్తగట్టు సింగారంలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రమోద్‌కుమార్ కథనం ప్రకారం.. కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన ఎండీ.యాకుబ్(45) కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. యాకూబ్‌కు ఒక కుమారుడు, కూతురు. కూతురు వివాహం చేసి ఇటీవల ఇల్లు నిర్మించు కోగా రూ. 5లక్షల అప్పు అయింది. అప్పు ఎలా తీర్చాలో తెలియక మద్యం సేవిస్తూ బాధపడే వాడు. భార్య కూలీ పని చేసి అప్పు తీర్చుదామని ధైర్యం చెప్పేది. మద్యం మత్తులో యాకూబ్ ఈ నెల 15న రాత్రి ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొం దుతూ శనివారం రాత్రి యాకూబ్ మృతి చెందాడు. మృతుని భార్య కై రూన్‌బి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీ గూటికి జెడ్పీ వైస్ చైర్మన్



శ్రీరాములుకు కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కిషన్‌రెడ్డి

ఐనవోలు: బీఆర్‌ఎస్ సీనియర్ ఉద్యమ నాయ కుడు, జిల్లా జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు కేం ద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమ క్షంలో ఆదివారం హైదరాబాద్‌లో బీజేపీలో చేరారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి కాషాయ కండువా కప్పి శ్రీరాములును పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధం గా మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నేత లు బీజేపీలో చేరారు. వీరితో పాటు సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, వనమాల కనపర్తి ఎంపీటీసీ మేరుగు రాజేందర్, జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ పొన్నాల రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు కోట నర్సయ్య, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మరుపట్ల నరేష్, నాయకులు రమేష్, రాజు, కృష్ణమూర్తి, శరత్, మురళి, శంకర్, రంజిత్, బీ రమేష్ బీజేపీలో చేరినట్లు పార్టీ వర్ధన్నపేట ఇన్‌చార్జి ముత్తిరెడ్డి కేశవ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే నాగరాజు

ఐనవోలు: మండలానికి చెందిన పలువురు బీఆర్ ఎస్ నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, మండల పార్టీ అధ్య క్షుడు సమ్మెట మహేందర్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీభవన్ వద్ద ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షం లో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఐనవోలు, పున్నేలు ఎంపీటీసీలు కొత్తూరి కల్పన, చాట్ల అరుణ, మాజీ సర్పంచ్ యాకర మంజుల, నాయకులు సూరయ్య, యాదగిరి, మధుకర్, అశోక్, రమేష్, సమ్మయ్య, రాములు, శ్రీను, చిన్న రాజు, కె రమేష్, శ్రీనివాస్, యుగంధర్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి మార్నేని వెం కటేశ్వర్‌రావు, బొల్లేపల్లి మధు, బీరం దేవేందర్, కె సునీల్, ఎండీ.రహీం, రుగ్వేద్, ర మేష్, శ్రవణ్, మురళి, కుమారస్వామి, అరవింద్, ప్రమోద్ తదిత రులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రాజు



ఎర్ర జెండాలు పాతి నిరసన తెలుపుతున్న సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు

పరకాల: ఎన్నికల ముందు పాలకులు ఇచ్చిన హామీలో భాగంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. పరకాల శివారులోని రాజీపేటలోని సర్వేనంబర్ 18,19 ప్రభుత్వ భూమిలో ఆదివారం పార్టీ ఆధ్వ ర్యంలో ఎర్ర జెండాలు పాతారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం మా దిరిగానే ఇళ్ల స్థలాలు, నిర్మాణాల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం కాలయాపన చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పేదల పక్షాన పోరాటాలను ఉధృతం చేసి అన్యాక్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడుకుంటామన్నారు. కార్యక్రమం లో సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ కమిటీ సభ్యు లు గోల్కొండ కుమార్, కిరణ్, కడారి మధు, మొగిళి, డి.రమేష్, సస్వేనా, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాల నీలో గోదాదేవి, పద్మావతి సమేత వేంకట్వేరస్వా మి 22వ బ్రహ్మోత్సవాలు వేదపండితుల మంత్రో చ్ఛరణల మధ్య ఆదివారం లాంఛనంగా ప్రారంభ మయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో రుత్వి క్కులు స్వస్తివాచనం, విశ్వక్సేనారాధనతో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పద్మావతి, గోదాదేవి సమేత వేంక టేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల ఎదుట జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. భక్తు లకు పండితులు రక్షబంధనం కట్టి ఉత్సవాల నిర్వా హణకు కంకణ బద్ధులను చేశారు. సోమవారం ధ్వజారోహణం, యాగశాలలో అగ్నిప్రతిష్ఠ చేయ నున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పం జాల అశోక్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి మేజర్ వడ్డెపల్లి నరేందర్, భక్తులు పాల్గొన్నారు.

శ్రామికవర్గ ఉద్యమానికి మార్గదర్శి లింగమూర్తి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్ రావు

వరంగల్ చౌరస్తా: విప్లవ శ్రామికవర్గ ఉద్యమానికి లింగమూర్తి అలియాస్ రామారావు మార్గదర్శి అని ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని 26వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర అధ్య క్షుడు ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన ఎఫ్‌టీయూ జాతీయ కమిటీ నాయకుడు కూరపాటి లింగమూర్తి సంతాన సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లింగ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లా డుతూ నగరంలో వివిధ కార్మిక ఉద్యమాల్లో పనిచే స్తూనే విప్లవ కార్మిక సంఘాల నిర్మాణానికి లింగ మూర్తి కృషి చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్బం ధాన్ని ఎదుర్కొని అనేకసార్లు జైలుకెళ్లారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఇప్పు జాతీయ కమిటీ నాయకుడిగా ఎదిగారని కొనియా డారు. సభలో ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ సభ్యు లు మోహన్, ఎండీ.రాఘుద్దీన్, రామకృష్ణ, తెలం గాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జడ సీతారామయ్య, అనురాధ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో లింగమూర్తి కుటుంబ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వర రావు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ నాయకుడు రాచర్ల బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న మంచాల కృష్ణమూర్తి

ఖిలా వరంగల్: ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధే తన ధ్యేయమని సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణమూ ర్తి అన్నారు. వరంగల్ శివనగర్ ఆర్యవైశ్య పరపతి సంఘం భవనంలో సంఘ కార్యదర్శి అంచూరి కిశోర్ అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం, వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కోశా ధికారి ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను సభ్యులు ఆమోదించారు. అనంతరం ఎన్నికల అధికారులు మానెపల్లి సుధాకర్, బొజ్జ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా మంచాల కృష్ణమూర్తి, ప్రధాన కార్యద ర్శిగా అంచూరి కిశోర్‌కుమార్, కోశాధికారిగా అయిత కృష్ణమూర్తి, ఆర్యవైశ్య ట్రస్టు చైర్మన్‌గా యెన్నంపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ప్రతాపని రవీందర్, కోశాధికారిగా వేసాల జగదీశ్వర్, పరపతి సంఘం అధ్యక్షుడిగా ఉప్పుగళ్ల సుధాకర్, కార్యద ర్శిగా వంగపల్లి అశోక్, కోశాధికారిగా కూరగాయల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఒరిగంటి విమల, బెజగం రాధిక, సాయిరాం, రేపాల హరిప్రసాద్, చిదురాల శ్రీనివాస్, మంచాల రాణి, రావికంటి అశోక్, శ్రీదేవి, బచ్చు సూరయ్య, త్రివేణి, సుప్రజ, పబ్బ శివశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

12శాతం రిజర్వేషన్ సాధనకు పోరాటం

హన్మకొండ: జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమ ర్తి రవి డిమాండ్ చేశారు. హనుమకొండలో మాదిగ జేఏసీ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చిన బీజేపీ.. వర్గీకరణ చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఓట్లు దండు కోవడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 12శాతం ఉందని ఈ మేరకు రిజర్వేషన్ కల్పిం చాలని సూచించారు. ఈ లక్ష్య సాధనకు మాదిగ జేఏసీ పోరాటం చేస్తోందని వివరించారు. ఈనెల లో రాష్ట్రవ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి, 30న హైదరాబాదులో మాదిగలతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశం లో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొం డ వీరేందర్, ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మైస ఉపేందర్, ఎడ్ల మైపాల్, మంద ఆరోగ్యం, బైరపాక జోజి, బరిగల బాబు, పాల్గొన్నారు.

ఉత్తమ పద్మశాలి ఉద్యోగులకు సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న పద్మశాలి కులస్తులు

వరంగల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉ త్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన పద్మశాలి ఉద్యోగులను సన్మానించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వ ర్యంలో హంటర్‌రోడ్డులోని బీసీనేత హాస్టల్‌లో ‘ఆత్మీయ అభినందన సభ’ను ఆదివారం నిర్వహిం చి అభినందించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడం రవిప్రకాష్ అ ధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈ గ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు పొందిన సన్మాన గ్రహీతలు సాంబారి సంజయ్, కుసుమ సత్యనారాయణ, ఆడెపు వేణుగోపాల్, బిజ్జా వెంకటేశ్వర్లు, ముడుతనపల్లి రమేష్, బాల రాజు, బిట్ల దివాకర్‌రాయ్, ఆడెపు గణేష్, మేరుగు దుర్గాప్రసాద్, మిట్టపల్లి భాస్కర్, గురప్ర రమేష్, సామల శరత్‌చంద్రను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మార్గం ధర్మదేవ్, కుసుమ సత్యనారాయణ, తాటి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న జైహింద్‌రెడ్డి

హన్మకొండ అర్బన్: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గానికి పోస్టల్‌కాలనీ రెడ్డి మహాసభ ప్రతినిధులు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపింది. హనుమకొండ పోస్టల్‌కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన రెడ్డి మహాసభకు సం ఘం అధ్యక్షుడు నల్లా రాజిరెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్న మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఏడుగురు పేద విద్యార్థులకు విద్యాకోసం ఆర్థిక సాయం అందించారు. అనంతరం రాష్ట్ర నాయకుడు గోపు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరే షన్ ఏర్పాటుతో రెడ్డి కులస్తుల చిరకాల వాంఛ నెర వేరిందని, అయితే కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించి పరిపూర్ణం చేయాలని కోరారు. కార్యక్ర మంలో రావుల నర్సింహారెడ్డి, జైహింద్ రెడ్డి, అధ్య క్షులు అర్జుల కిషన్‌రెడ్డి, తాటిపెల్లి గణపతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఉన్నారు.

పాట.. సామాజిక ఉద్యమానికి బాట



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న అతిథులు

కాశిబుగ్గ: సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి, ప్రజల్లోకి తీసుకుపోవడానికి పాట ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ఆరె కుల సం క్షేమ సంఘం నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. వరంగల్ శివనగర్‌లోని సాయి కాన్వెన్షన్ హాల్‌లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి అంజన్‌రావు ఆధ్వర్యంలో రూపొందించిన సామాజిక ఉద్యమాల పాటల సీడీ ఆవిష్కరణ కార్య క్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ, నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై అంజన్ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో బీసీ జాబితాలో ఆరె కులం ఉన్నప్పటికీ కేంద్రంలో ఓబీసీ జాబితాలో లేకపోవడంతో ఆరె కులానికి తీవ్ర నష్టం జరుగు తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు, ప్రభాకర్, ఆరె కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలి



మాట్లాడుతున్న ఎస్సై రాజాబాబు

కాజీపేట అర్బన్: మైనార్టీ గురుకులలోని పదవ తరగతి విద్యార్థు లకు ఆల్ ది బెస్ట్ స్టూడెంట్స్ అని మడికొండ ఎస్సై రాజాబాబు తెలి పారు. కాజీపేట మండ లం కడిపికొండలోని మైనార్టీ గురుకుల పాఠశా లలోని పదవ తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎస్సై పలు సూచనలు చేశారు. ఒత్తిడిని జయించి ప్రశాంతంగా పరీక్షలను రాయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.